గోముఖవ్యాఘ్రం

భోజనం చేసి, పరండాన పాటాకుచుట్ట వెలిగించి అరుగుమీద కూచున్నారు పరమేశంగారు. పిల్లలు వచ్చిపోయేవాళ్లని చూస్తూ, పుస్తకం విప్రహాన్య పోతుగా ఉండి నెరిసిన జుట్టు, బ్రష్‌వంటి కళ్లాంటి మోకైనవిగా కనం. గావంచాకట్టుకొని కూచున్నందువల్ల, కొజ్జగలమనిషేమో, చెక్కని విగ్రహాలా ఉన్నాడు.

అకస్మాత్తుగా ఆయన దృష్టి చేతి సంచితో వస్తున్న ఓ వ్యక్తిమీద పడింది. లోగిట అయిన్నో పరిచయం ఉన్నట్టుంది. "ఎప్పుడండీ అన్నగారు, రావడం? దయచేయండి" అంటూ ఆహ్వానించారు, ఆ వ్యక్తి యింటి సమీపంలో కొచ్చేసరికి.

అతిమూత్రవ్యాధి నెమ్మదించును

మూత్రపిండాలు చక్కరపోవటం అతిమూత్రవ్యాధి (DIABETES) అంటారు. ఇది అంతా ఉపద్రవకరమైన వ్యాధి అంటే. దీని వాలనుండి ఆయుర్దాయం క్షీణించి మృత్యువుకు అవసరమైనంతగా తగ్గిపోతుంది. అకిలి తరచుగా నోళ్ళు ఎండిపోతాయి. కేకి చక్కెంలేకుండగా మూత్రం. అయిలు పడలేకపోయి, దురద మొదలైనవి. పనిపి భారకం అనేక సంవత్సరములు ఎరోధనల ఫలితంగా తయారు కాబడినది. దీని వాడటంవల్ల వేవకు పేల మందమ్యాల్యుమిలుమిమిండ బయిటపడ్డారు. దీన్ని వాడిన గుండెలేక మూడవ రోజు నుండే మూత్రంలోని చక్కెర తగ్గించి అత్యధిక మూత్రంకూడా నివారిస్తుంది. మూడురోజుల తర్వాత మిగిలిన తేడిక ఇస్తుంది. దీనికి పత్యంలేదు. ఆహారపు అవసరం లేదు. వివరములు గల ఆంగ్లము కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపెదము.

50 బిళ్లల బుడ్డి ధరలు రు. 6-12-0 లు.

ఎక్కువగా వాడితే ఉచితము.

Venus Research Laboratory(A.P.W)
P. O. Box No. 537, Calcutta.

"ఇప్పుడేనండీ, మెయిల్‌లో వచ్చాను. మళ్ళా వస్తాను, మాటాడుకుందాం. ఇంకా వుంటారా!" అన్నాడా వ్యక్తి.

"మళ్లా రావడ మేమిటండీ? ఇంకా సయం, రండి, కాళ్లు కడుక్కోండి" అని "అమ్మాయి పరలక్ష్మి! చెంబుతో నీళ్లు తీసుకురమ్మా పెదనాన్నగారికి" అంటూ ఓ పెద్దకేక వేశారాయన.

"తెస్తున్నా, నాన్నా!" లోపల్నుంచి సమాధానం వచ్చింది.

"గాంధీ నన్నగారూ! అలా సంకోచిస్తారేం? మనలో మనకి ఎరిమరికి తేమిటండీ? అబ్బే, మీ రికేం మాటాడకండి. ఇలా తెండి సంచీ" అంటూ పిరాస్వామిగార్ని సమీపించి, ఆయన చేతిలోని సంచీ తీసుకున్నారు పరమేశంగారు.

మన్మథుడి

ఇంకేమీ మాటాడ్లేక పోయారు పిరాస్వామిగారు. ఆయన బయల్దేరింది, ఇంకా ఊరికే. కాని యీ ఆకస్మిక ఆహ్వానాన్ని కాదనటానికి మనస్కరించలేదాయనకి. "ఇంత ఆప్యాయంగా పిలుస్తాంటే కాదని వెళ్ళిపోడం అంత బాగుంటుందా?" అనుకున్నాడు. అయినా యీ రోజుల్లో పిల్చేవాళ్లేవరు? ఎవరో ఉదారస్వభావులూ, ఉదాత్తహృదయులూ, అప్పుడే! అటువంటి గుణాలు కలవారుం కాబట్టే ఆహ్వానించారు. అలాంటి మనుషులుమీద కోపమని వెళ్ళిపోడం ఏ మంత సబబుగా వుంటుంది? ప్రగాఢమైన విశ్వాసం అనిపించుకుంటుంది అనుకొని తృప్తిపడింది అంగుళీయం కాదు పిరాస్వామిగారు. ఇంకా ఏమో ఆలోచనలు వెళ్లాలో ఏ ఉన్నారాయన.

"అబ్బా పరమేశన్నగారి పిల్లమ్మా!" అన్న మాటలు విని మూసివరికి పరమేశంగారి అమ్మాయి పరలక్ష్మి సిగ్గుపడ్డట్టుగా నిలుచుంది. పిరాస్వామిగారు ఆ అమ్మాయి కేసి తేరిపారచూడసాగారు. గోమేధికాయుగం అట్టే లేకపోయినా, కురుగా లేకుండా ఉంది. ఈడొచ్చిన పిల్ల కావలసిన మూలాన్ని, ప్రతి అంగం సందుగా పుష్టిగా ఉంది, నీళ్లచెంబు చేతికందిచ్చి నించుంది, కాళ్లు కడుక్కోనే వరకూ. కాళ్ళు కడుక్కున్నాక చెంబు తీసుకొని లోపలికి పోయింది.

"అమ్మాయి పెద్దదయ్యిందే" అన్నారు పిరాస్వామిగారు.

"మరేం" అని పమోదమన్న తువ్వాలు చేతులూ ముఖం తుడుచుకోనేందుకు పిరాస్వామిగారి కిచ్చి లోపలి కాహ్వానించారు. పరమేశంగారు ముందు దారితీస్తూ.

పిరాస్వామిగారు భోంచేయడం అయిపోయాక లౌతాఖానికి మాట్లాడుకున్నారు చాపమీద యిద్దరూ.

"ఆ మీటండి అన్నగారూ, అంతా కుశలేనా? ఏమిటి పనిమీదొచ్చారు?" అనడిగారు పరమేశంగారు. ఆయనడిగే దోరణి, తెలిక అడిగినట్టులేదు.

"మీకు తెలీదా?" ఎగురవ్రశ్న వేశారు పిరాస్వామిగారు.

"అబ్బే తెలీదండి!" వ్యగ్రత కనబర్చారు పరమేశంగారు.

"సరే" అని నిట్టూర్చి "మీకు తెలుసు ననుకొంటున్నాను. మరేం లేదండి, మన సాంబయ్య శ్రీగారున్నారుకదూ.....?"

"ఏ సాంబయ్య శ్రీగారు?"

"అదేనండి, కుందం సాంబయ్య శ్రీగారు; వారింట్లో ఓ అబ్బాయున్నాడు, ఓ అబ్బాయేమిటి లెండి, వారి కొడుకే, ఉన్నాడని, మన్న మీవూరి సంపెరయ్యగారట, మా పూర్వోన్నిపస్థితి కలవ్వగా, పిల్లవాడు లక్షణమైనవాడు, సరి పుత్రుడున్నాడు, వాడుకు మన్నులు పెద్దవాళ్ళం గనుక తీసుకు ఉన్నవారూ అని సెలవిచ్చారు. వాళ్ళి సాంప్రదాయం కుండా వంటి కలవారు. మన మన్నులు మీరుకోడ పిల్లవాడి మూలేళ్ళు పొవస్తాంది. కనుక పరిగణించవలసిన పనిలేదు. వారు వస్తాంగాన్ని గట్టి మాటే యీసంబంధం మంచిదేనా కనిపిస్తాంది. పోనీ వాడాలా? అని సలహా అడిగేరు" అని ఆలోచనలు పిరాస్వామిగారు.

కిమను ఎప్పుడంటే కొంచెం గాబరాపడ్డారు పరమేశంగారు. ఆయన మనస్సులో ఏ సందేహాలు ఆశ్చర్యాన్ని సూచించే భావాలేమీ కనబడలేదు. "తెలుసు సుమా" అని హెచ్చరిస్తున్నట్టు నో సలుపా త్రం ఓ భావాన్ని అస్పష్టంగా ప్రదర్శించింది. మధ్య

మధ్య చిన్న చిరునవ్వు నవ్వేవారు. ఆ నవ్వు సంతోషంతో నవ్వింది కాదని స్పష్టంగా తెలిసిపోతోంది ఆ సంగతి వీరాస్వామిగారు మాత్రం గ్రహించలేదు. ఆయనముఖం మరో వేపు పెట్టుకొని మాటాడుతున్నారు.

"మంచి పని జరిగింది" ఏదో ముంచుకొస్తున్నట్టు అందుకున్నారు పరమేశంగారు. వీరాస్వామిగారు ఓసారి వింతగా పరమేశంగారి ముఖంకేసి 'ఏమిటి?' అని ప్రశ్నిస్తున్నట్టు చూసి, ముఖంకిందకు దించేసుకున్నారు చెప్పమన్నట్టు.

"అవును, మీరు నాకు తటస్థించడం చాల మంచిదైంది. లేకపోతే తర్వాతి విచారించాల్సొచ్చేది" అన్నారు పరమేశంగారు.

"మీరనేదేవిటి?" మరీ ఆశ్చర్యపోతున్నారు వీరాస్వామిగారు.

"ఏమీ అనుకోరు గదా?"

"అదేమిటి తమ్ముడుగారు, నా దగ్గిర సంశయిస్తారేం?"

"ఏమో లెండి!"

"అబ్బే, అలాంటి దేవీ అనుకోకండి"

"అయితే వినండి మీరు తక్షణం బయల్దేరి, బండిదొరుకుతుంది, వెళ్ళిపొండి."

"అంటే?" విపరీతమైన ఆశ్చర్యాన్ని ప్రకటించారు. వీరాస్వామిగారు.

"తక్షణం ప్రయాణంకండి, తర్వాత చెబుతా."

"ఏమిటి యింతలా మాటాడుతున్నారు?

"తర్వాత చెబుతానన్నాగా?"

"అబ్బ, చెప్పండీ బాధించకపోవొచ్చింది యింతకీ?"

"వొచ్చింది కాబట్టే మీ మేలుకోరే వాళ్లలో నేనొకణ్ణి గనక యిలా చెప్పాల్సొచ్చింది"

"నా కర్థం కాడం లేదు మీ మాటలు?"

"సరే వినండి, మీరు కాదూ, కూడదు, యిప్పుడే తెల్సుకోవాలంటున్నారు గనుక చెబుతున్నాను." అంటూ మొదలెట్టారు పరమేశంగారు "మీకు ఆ సంబంధం గురించి చెప్పారు చూశారూ శంకరయ్య, అతనెవరో తెలుసా? ఆ పిల్లాడి పెత్తల్లి మొగుడు. అంచేత మీకు ఆ కుటుంబం గురించి అంతగా పొగిడి చెప్పుకొచ్చారు. మీరు వాడి మాటల్లో పడిపోయారు అందుకే మీరు నాకు తటస్థించటం చాల మంచిదైందన్నాను. లేకపోతే మీరు వెళ్ళి సంబంధం స్థిరపర్చుకొనేవారే మనబోంట్లం, మాటిచ్చేమంటే తిరిగిపోలేం అప్పుడు ఎంతేనా విచారపడాల్సొచ్చును నిష్కారణంగా పిలదాని గొంతు కోయాల్సొచ్చును ఇంతకీ విషయమేమిటంటారా, ఆ పిల్లాడికో విధవ అప్ప ఉంపేది అది యీ మధ్యనే ఓ కులంలేని వాడితో పుడాయించేసింది అది పొక్కకుండా ముంగుగానే యెలాగోలా ఆ కుర్రాడి పెళ్ళికానిచ్చేద్దామని ఎత్తు వేశారు. ఈ శంకరయ్యకి కుర్రాడంటే మంచి ప్రేమలెండి. అంచేత అత నేకల్పించుకొని తిరుగుతున్నాడు. వాడికి మీరే దొరికారు. అది కారణం. లేకపోతే యేవీ నా యింట్లో పిల్ల లేదూ? చూస్తూ చూస్తూ పిల్ల గొంతు పిసగ్గలమటండీ. అసలు వాళ్లి వంశమే అలాంటిదండి" అని తన ధోరణికి ఫుల్ స్టాప్ పెట్టారు.

"ఆరి పిడుగా!" అనందుకున్నారు వీరాస్వామిగారు. "ఇప్పుడు నాకూ తెలుస్తుందండీ వీళ్ళ మోసం. వాడెలా నటించాడో చూశారా? అసలు వాడు పెళ్లి సంబంధానికి రానట్టూ, వేరే ఏదో పనిమీద వచ్చినట్టు, ఆ కుర్రాడిగురించి తనకి తెలిసున్న భోగట్టా చెప్పినట్టూ మాత్రమే ప్రవర్తించాడు. ఎంత మోసం!"

"పోనీలెండి. అయినా, మోసం ఎంతకాలం దాగుతుందండీ?"

"మరేం?"

"సరే, మీకు బండికి టైమైనట్టుంది మరి. ఓరోజు ఉండి పొమ్మందా మనుకున్నాను గాని, మళ్లా వాళ్ళంతా వస్తే లేనిపోని తగువులూ, గిగువులూను. ఇవన్నీ ఎవరు పడతాడు? మీరా, తగువులంటే కిట్టనివారు. ఏం చేస్తాం? మరొకప్పు డెప్పుడైనా దయ చేద్దురుగాని. ఇలాటి సమయాల్లో మిమ్మల్ని ఆపుచేయడం నాకూ భావ్యంకాదు." ప్రేమంతా వొలకబోసేశారు పరమేశంగారు.

"మరి చూస్తున్నారు కదూ?" అన్నారు వీరాస్వామిగారు.

"నాకు చెప్పాలటండీ" దివ్యదృష్టి దురంధరుడిలా.

"మరి వెళ్ళొస్తా" అంటూ లేచారు వీరాస్వామిగారు.

"చిత్తం. దయమాత్రం వుంచండి. మరోసారి తప్పక దయచెయ్యాలి మా యింటికి" అని, "అమ్మాయ్, పెదనాన్నగారి సంచీ యేదమ్మా" అని కేకేశాడు.

వరలక్ష్మి సంచి తెచ్చి యిచ్చింది. సంచి తీసుకొని, వీధిలోకి కూడావచ్చి సంచి వారి చేతికిచ్చి ఓ వొంకర నమస్కారం పారేసి, ఓ తమాషైన నవ్వు నవ్వేశారు పరమేశంగారు.

వీరాస్వామిగారు పెద్దపెద్ద అంగలు వేసుకుంటూ వెళ్ళిపోయారు. ఆయన వీధిమలుపు తిరిగిపోయేవరకూ అక్కడే నించొని, మలుపు తిరిగిపోగానే "హమ్మయ్య" అని పెదవి అదోతమాషాగా విరిచారు. 'హమ్మయ్య' అంటంలోనూ, ఆ పెదవి విరవటంలోనూ 'పిడ విరగడైపోయింది' అనే భావం స్పష్టంగా ఎక్కువ కళ్లలోంచి చూసినట్లు వ్యక్తమయింది.

వీరాస్వామిగారు వెళ్లి నాల్గురోజులైంది.

హాస్య కథలు

తుమ్మలపల్లి రామలింగేశ్వరరావు

"శ్రద్ధగా బడి పారముల్ చదువుచున్న
బాలకా! తండ్రిగా రింటివద్ద కలరె?"
"నాన్నగా రింటివద్ద లేకున్నయెడల
ఇంత కష్టనిష్ఠురము నా కేలనయ్య"

తనకు నభిమానమైన గ్రంథమ్ము పేర్ల
నొక్క నూటికి తక్కువ యుండనట్లు
వ్రాయు మన్నంత నొక వణిగ్వరుని కొడుకు
వందసార్లు వ్రాసెను బ్యాంకు ప్యాసుబుక్కు॥
"భారతీయంబు దర్శనభాష్య మొకటి
చాలచక్కని గ్రంథమ్ము చదువుమయ్య"
"దానికొర కింత వేచియున్నాను నేను
మంచిదైన యెడల సినీమాకు నెక్కు"

★ గోముఖవ్యాఘ్రం ★

పరమేశంగారు తనపాచిక పారిందికదా అని పరమ సంతోషంలో ఉన్నారు. మంచి మాత్రవేసి మరలించేశాంగదా అని మహదానందభరితుడైపోయాడు. కడుపులో ఉన్న ఉక్రోషమంతా తీరిపోయినట్టు ఉషారుగా ఉన్నాడు. 'పరమేశం అంటే యేమనుకున్నారో వెధవలు, విజ్ఞేదిరించి వాళ్లి బాగుపడదామనే కాబోలు. ఇప్పుడు తెలుస్తుంది అబ్బాయిల సత్తువ.' అనుకొంటూ కుచ్చులాంటి తన మీసాన్ని ముచ్చటగా యెన్నోసార్లు దువ్వుకున్నారు యీ నాల్గురోజులూ. ఇప్పుడుకూడా అదే అనుకొంటూ ఇంటోంచి బయలేదేరారు. గుమ్మం దగుతుండగా పోస్ట్ మేన్ వచ్చి 'పోస్ట్' అన్నాడు.

"ఉండవయ్యా, యేంపోసు?" పరధ్యానంగా అనేసి పోబోతున్నారు, పరమేశంగారు.

"మీకేనండీ పరమేశంగారు! ఏంపోస్టని వెళిపోతారేం?" పోస్ట్ మేన్ రెటించాడు.

"ఓహో! లేదునాయనా! ఏదో అలా పరధ్యానంగావున్నాలే. యిలా తే!" అంటూ కవరు తీసుకొని లోపలికివెళ్లారు. కవరుచించి చూసేసరికి ఓ పెద్ద ఉత్తరంఉంది దాంట్లో. ఇలా చదవడం మొదలెట్టారు:

పెద్దాపురం
ది.....

చిరంజీవి పరమేశంగారికి!

పీరాస్వామి దీవించి వ్రాయునది—

మీవద్దనుంచి బయల్దేరి యింటికి సురక్షితంగానే చేరుకున్నాను. మీరు చూపిన ఆదరణకి యెంతో ఆనందించాను. మీ మేలు జన్మలో మర్చిపోలేను. మీకు ఎన్నో విషయాలు రాయాలని అభిలాషుంది. కాని అన్నీ రాయటానికి నాకవకాశంలేదు. అయినా కొన్ని తప్పకుండా రాయాలని సంకల్పించుకొని రాస్తున్నాను.

మీరు వెళ్ళిపొమ్మని చెప్పినవెంటనే నేను పెద్దపెద్ద అంగలు వేసుకొంటూ వెళ్ళిపోయాను. ఎంచేతనంటే నేను నిజంగా వెళిపోయినటు మీకు నమ్మకంకలిగించడం అవసరమనితోచి అలాచేశాను. మరొకళ్లేనే నిజంగానే వెళ్లిపోయేవారేనేమో! కాని నేనిలా ఎందుకుచేస్తాను? నేనేకాదు వ్యవహారపరిజ్ఞానంగలవాళ్ళెవరైనా అలా చేయరనే నా అభిప్రాయం. ఆ వ్యవహార పరిజ్ఞానంతోనే, కర్రవిరగని, గొర్రెచావని పద్ధతిలో మీ ఎదుట అలా సంచరించి తిన్నగా సొంబమూర్తిగారింటికి వెళ్ళాను. అలా వెళ్లడంలో నావుద్దేశం వాస్తవపరిస్థితులు తెలుసుకుందామనే సుమండీ.

వెళ్ళాక నాకు యాథార్థమైన విషయాలు తెలిశాయి. యీ విషయాలు నాకంటే మీకే బాగాతెలుసు. అయినా పరాకుపడ్డారేమోనని—అటువంటి పరిస్థితికి అవకాశంలేదనుకొండి—రాస్తున్నాను.

మీరు శెలవిచ్చినటు ఆ కుర్రాడి అప్పగారు లేచిపోవడం నిజమే. అయితే అటువంటి విషయాల్లో నాకంత పట్టింపులేదు. తర్వాత, శంకరయ్యగారు 'పిల్లవాడి పెత్తండ్రి' అన్న విషయం నాకు ముందుగానే — అంటే ఆయన మా గ్రామం వచ్చినప్పుడే—తెలుసు. కాని మీ దగ్గిర తెలీనట్టు నటించాను. అలా నటించాల్సిన పరిస్థితి గనక అలా చేశాను; క్షమించండి.

ఇక ఆఖరున మీకు తీక్షణంగా రాయాల్సిన విషయం మరోటుంది. మీ వంటి గోముఖవ్యాఘ్ర మనస్తత్వాలు గలవాళ్లి సమాజాన్ని వెంటాడుతున్నంత కాలం, సమాజపురోభివృద్ధి సున్న. ఘాటుగా రాస్తున్నానని గాబరా పడకండి. ఏం చేయను? విషయం అలాంటిది. లేకపోతే—అయ్యా, పరమేశంగారూ! అసలు విషయం ఇదే, జాగ్రత్తగా చదువుకోండి,—లేకపోతే మీ అమ్మాయిని చేసుకోలేదని, ఇక ఏ సంబంధం వచ్చినా ముందుగానే మీరు కల్సుకొని ఏదో అభూతకల్పనలన్నీ వాళ్ళమీద చెప్పి, ఆ వచ్చిన సంబంధాల్నన్నిటినీ వెళ్ళిగొట్టేస్తారా? ఇదా మీరు తలపెట్టిన మోసం? అయినా, మోసం ఎంతకాలం దాగుతుందండీ? మీ విషయంలో వెంటనే బయటపడిపోయింది.

జరిగిందేదో జరిగిపోయింది. చి॥ సౌ॥ మా అమ్మాయికీ, చి॥ ఆ అబ్బాయికి వివాహం నిశ్చయమైపోయింది. ముహూర్తం ఇంకా పెటించలేదు. పెటించాక రాస్తాను. పెళ్లికి మీరు తప్పకుండా రావాలి.

ఇట్లు మీ శ్రేయోభిలాషి,
పీరాస్వామి.

ఉత్తరం ముగిస్తూనే, నేలమీద కుప్పలా కూలబడిపోయారు పరమేశంగారు. "జూటాగాడిది! నమ్మకంగా గొంతుకోశాడు." అన్న వాక్యాలు ఆయన నోటినుండి బరువుగా వెలువడ్డాయి. ★

స్కిన్‌డెక్స్
గజ్జి, దురదలు, పుండ్లు, మొ॥ చర్మవ్యాధులకు దివ్యౌషధము
శ్రీవల్లి కెమికల్స్ & డ్రగ్స్ లిమిటెడ్, మద్రాసు-౨౦.

స్టాండర్డ్ మిల్స్
బుక్-బైండింగ్ క్లాత్



ఎక్కౌంటు పుస్తకాలు
తయారుచేయువారికి
బుక్ బైండర్స్‌కు-ప్రింటర్స్‌కు,

ది స్టాండర్డ్ మిల్స్ కో. లిమిటెడ్. న్యూ ప్రభాదేవి రోడ్, బొంబాయి 28.

SM-5-S-TBL.